ప్రజాశక్తి

శనివారం 22 ఏప్రిల్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

కమిటీలు.. కాలయాపనకేనా..

పంచ గ్రామాల భూ సమస్య కొలిక్కి వచ్చేనా..

పంచ గ్రామాల వ్యూ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'పంచ గ్రామాలు' - విశాఖ, ఉత్తరాంధ్రలో ఈ పేరు వినని వారుండరు. ఒకటా...రెండా.. దశాబ్దాల నాటి భూ వివాదమిది. అందులో చిక్కుకుని పాతికేళ్లుగా పాలకుల చేతిలో మగ్గిపోతున్న పంచగ్రామాల రైతుల కష్టాలు వర్ణనాతీతం. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కమిటీలు వేసి కాలయాపన చేయడం ఆనవాయితీగా మారింది. దశాబ్దాల పాటు భూములను సాగుచేస్తూ జీవిస్తున్న వేల మంది రైతులు, వారి కుటుంబ సభ్యులకు ఈ వివాదం తీరని వేదన మిగులుస్తోంది. ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇళ్లకు సైతం మరమ్మతులు చేసుకునే అధికారం రైతులకు లేదు. బోర్లు వేసుకునే వెసులుబాటూ లేదు. అధికారులు సైతం ఈ పంచగ్రామాల భూ వివాదాన్ని మరింత జటిలం చేస్తున్నారు. సింహాచలం లక్ష్మీ నృసింహస్వామి పుణ్యక్షేత్రం ఒకవైపు, వందల ఎకరాల భూమి, ఐదు గ్రామాలకు చెందిన 12 వేల మందికిపైగా ప్రజలు మరోవైపు కమిటీలు, కోర్టు కేసులతో నలిగిపోతుండం దశాబ్దాల నుంచీ కొనసాగుతోంది.

పంచ గ్రామాలు.. కమిటీల కథ

పంచ గ్రామాలుగా పిలవబడే అడవివరం, చీమలాపల్లి, పురుషోత్తమపురం, వేపగుంట, వెంకటాపురంల్లో సుమారు 1730 ఎకరాల మాగాణి, మెట్ట, బంజరు, పోరంబోకు భూములు స్థానిక ప్రజలు, రైతుల సాగుబడిలో ఉన్నాయి. విశాఖ నగరాభివృద్ధి జరుగుతున్న క్రమంలో పాలకుల కళ్లు ఈ భూములపై పడి వాటిని వారికి దక్కకుండా దేవుడిమాన్యంలో కలిపేసే కుట్రలు కొనసాగుతున్నాయి. 1996లో నాటి పాలకులు తొలుత ఇందుకు ఆజ్యం పోశారు. 2019 నుంచి నేటి వరకూ వైసిపి ప్రభుత్వం మూడు కమిటీలు వేసింది. ఈ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పంచ గ్రామాల భూ సమస్యను తాను అధికారంలోకి వచ్చీ రాగానే పరిష్కరిస్తానని 2019లో ఎన్నికల హామీ ఇచ్చారు. 2023లో వేసిన కమిటీలో దేవాదాయ శాఖ మంత్రి, విశాఖ మంత్రి అమర్‌నాథ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని అధికారికంగా ఉంచారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ సహా సింహాచలం దేవస్థానం ఇఒ కూడా ఉన్నారు. అనధికారికంగా పెందుర్తి ఎంఎల్ఎ అదీప్‌రాజు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా ఈ వ్యవహారంలో భాగస్వాములౌతున్నారు. మొత్తంగా పంచ గ్రామాల్లో 11,282 ఎకరాల భూమి ఉండగా చంద్రబాబు కాలంలో 9069 ఎకరాల భూమికి పట్టాలిచ్చారు. మిగిలిన 1785 ఎకరాలకు సంబంధించి 'పంచ గ్రామాల' భూ సమస్య కొనసాగుతోంది.

2000 దశకంలోకి వెళ్లి చూస్తే..

1996లో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలను ఆధారం చేసుకుని మిగతా 2లో..

రంజాన్ శోభ

విశాఖలో రంజాన్ శోభ నెలకొంది. నెల రోజులుగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను ఆచరించిన ముస్లిములు శనివారం రంజాన్ జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలోని అన్ని మసీదులూ పండగకు శుక్రవారం ముస్తాబయ్యాయి. రంగు రంగుల విద్యుత్ కాంతులతో మెరిసిపోయాయి. హలీం సెంటర్లు కిటకిటలాడాయి.

జివిఎంసి స్థాయీ సంఘంలో

96 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో జరిగింది. అజెండాలో 97 అంశాలు పొందుపరచగా ఒక్కటి మినహా అన్నీ ఆమోదం పొందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి దాదాపు రూ.1395.50 లక్షల విలువైన పనులకు ఆమోదం లభించింది. మెకానికల్ విభాగంలో వాహనాల మరమ్మతులు, మొదలైన వాటికి దాదాపు రూ.65.76 లక్షలు, ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి దాదాపు రూ.307 లక్షలకు ఆమోదం దక్కింది. 43వ అంశం వాయిదా పడినట్లు మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను సిఎం అడ్డుకోవాలి

▶ వార్త 2లో..

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

▶ వార్త 2లో..

పలు రైళ్ల దారి మళ్లింపు

▶ వార్త 2లో..

ప్రధాని మోడీ నుంచి అవార్డు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

అనకాపల్లి కలెక్టర్‌కు స్వచ్ఛభారత్ అవార్డు

ప్రజాశక్తి - అనకాపల్లి : అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి స్వచ్ఛభారత్ - 2022 అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. పరిపాలనా విభాగంలో స్వచ్ఛభారత్ ప్రమోటింగ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంట్రల్ ద్వారా ఉత్తమ సేవలు అందించినందుకుగానూ ఈ అవార్డు దక్కినట్టు కలెక్టర్ కార్యాలయ అధికారులు తెలిపారు. పలువురు ఆయన్ని అభినందించారు.

చందనోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - సింహాచలం : ఈ నెల 23న జరగబోయే చందనోత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి లోటుపాట్లూ జరగకుండా దర్శన ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం సాయంత్రం సింహచలం కొండపై ఆనందనిలయంలో చందనోత్సవ ఏర్పాట్లపై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా ఈ నెల 23 తెల్లవారుజామున 3 గంటల నుంచి 3.30 మధ్య ఆలయ ధర్మకర్త, వారి కుటుంబ సభ్యులతో పాటు దేవాదాయశాఖ మంత్రివర్యులు స్వామివారిని దర్శించుకుంటారని, అదే సమయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. అనంతరం 3.30 నుంచి 4.30 గంటల మధ్య వివిఐపి దర్శనాలు ఉంటాయన్నారు. దేవస్థాన ట్రస్టు సభ్యులు స్వామి వారిని దర్శించుకుంటారన్నారు. రూ.300, రూ.1000, రూ.1500 టిక్కెట్లలో దర్శన వేళలను ముద్రించనున్నట్టు తెలిపారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉచిత దర్శనంతో పాటు టిక్కెట్లపై భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవచ్చన్నారు. వివిఐపి స్లాట్‌ల వివరాలు వెల్లడించారు. ప్రతి 20 మీటర్లకు ఒక వాటర్ పాయింట్‌ను దేవస్థానం, జివిఎంసి ఏర్పాటు చేశాయన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల ఏర్పాట్లను జివిఎంసి చూస్తోందన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నిరంతరం విద్యుత్తు ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. పోలీసు కమిషనర్ డాక్టర్ సిఎం.త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ భక్తుల రద్దీ దృష్ట్యా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో సింహాచలం ఇఒ త్రినాధరావు, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ అజాద్, డిసిపిలు ఆనందరెడ్డి, వి.నాగన్న, విద్యాసాగర్ నాయుడు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత వారు చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.

ఏర్పాట్లు వివరాలను వెల్లడిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

మొదటి పేజీ తరువాయి..

కమిటీలు.. కాలయాపనకేనా..

2000లో ప్రభుత్వం 578 జిఒ ఇచ్చింది. అది 2004 ఏప్రిల్ వరకూ అమల్లో ఉంది. ఆ తర్వాత వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం 2005 మార్చి 5న ఆ జిఒను రద్దుచేస్తూ మరో జిఒ 253ను ఇచ్చింది. కాంగ్రెస్ నేత ద్రోణంరాజు సత్యనారాయణతో కమిటీ వేసింది. ఓ పక్క ఈ కమిటీ ఇలా వేశారో లేదో.. మరోపక్క అదే ఏడాది అక్టోబర్‌లో పీఠాధిపతులంతా దేవాదాయ భూములన్నీ అన్యాక్రాంతం అవుతున్నాయని కోర్టుకు వెళ్లారు. ఈ ప్రాంతంలో పంచగ్రామాల సమస్య కూడా ఉండడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది. కమిటీలతో కాలయాపన, కేసులతో మోసం చేయడం తప్ప నాటి టిడిపి, కాంగ్రెస్, నేటి వైసిపిలు చేసిందేమీ లేదు. రైతులు అడుగుతున్న 1785 ఎకరాల భూమి పరిష్కారానికి చిత్తశుద్ధి కనబర్చలేదు. 2024 ఎన్నికల నేపథ్యంలో మళ్లీ నేతల నోట నుంచి ప్రకటనలు రావడంతో తాజాగా పంచగ్రామాల రైతుల్లో ఆగ్రహం రేగుతోంది. మాజీ మంత్రి ముత్తంశెట్టి సోదరుడు ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో 10 ఎకరాలు తీసుకుని రైతుల భూముల నుంచి రహదారి వేసుకుంటే లేని ఆటంకం మా భూమిని దఖలు చేయడానికే వచ్చిందా ? అంటూ పంచగ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

96 అంశాలు ఆమోదం

ఛైర్‌పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, డిసి (రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్లు ఆర్‌జివి.కృష్ణ, సింహాచలం, మల్లయ్యనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మనోజ్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ నగరానికి చెందిన జెమ్మాలజిస్ట్ ఎస్.మనోజ్ కుమార్‌కు ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ డాక్టరేట్ ప్రదానం చేసింది. సింగపూర్‌లోని పెనాంగ్ రాయల్ కరిబియాన్ క్రూజ్‌లో ఈ నెల 17 నుంచి నాలుగు రోజులపాటు ప్రపంచ ఆస్ట్రోలాజికల్ సెనేట్-2023 జరిగింది. వివిధ దేశాలకు చెందిన జెమ్మాలాజిస్ట్‌లు, జ్యోతిష్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. జెమ్మాలజీలో పరిశోధన చేసిన మనోజ్ కుమార్‌కు ఫెడరేషన్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ విషయాన్ని ఆయన శుక్రవారం మీడియాకు తెలిపారు.

ఎయుటిడి చొరవతో ఇంటికి చేరిన గృహిణి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : భర్త వేధింపులు తాళలేక బయటకు వచ్చిన మహిళను ఎయుటిడి సిబ్బంది గమనించి.. ఆశ్రయం కల్పించి, కంచరపాలెం పోలీసుల సహాయంతో కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు. శుక్రవారం ఎయుటిడి కార్యదర్శి ప్రగడ వాసు మీడియాకు తెలిపిన సమాచారం ప్రకారం... కంచరపాలెంలో భార్యాభర్తలు పి.భాను, రవికుమార్ ఉంటున్నారు. భర్త నిత్యం తాగొచ్చి కొట్టడం వల్ల భయంతో రెండు రోజుల క్రితం ఇంటి నుంచి భాను బయటకు వచ్చేసింది. ఆశీల్‌మెట్ట ఫ్లైఓవర్ కింద ఆమె సంచరిస్తుండగా ఎయుటిడి సిబ్బంది గమనించారు. ఆమెకు టిఎస్‌ఆర్ మహిళా షెల్టర్‌లో ఆశ్రయం కల్పించారు. ఈ మేరకు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందగా వారు వాకబు చేసి శుక్రవారం ఆమెను కుటుంబ సభ్యుల దగ్గరకు చేర్చారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను సిఎం అడ్డుకోవాలి

ప్రజాశకి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడ్డుకోవాలని సంప్రదాయ మత్స్యకార మహిళా సంఘం (సిఎఫ్‌టియుఐ) కార్యదర్శి ఎం.లక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 749వ రోజుకు చేరాయి. దీక్షల్లో మత్స్యకార మహిళలు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటికీ 8500 మంది ఉక్కు నిర్వాసితులకు ఉద్యోగాలు రాలేదన్నారు. వారందరికీ న్యాయం చేయాలన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా రెండేళ్లుగా పోరాటం సాగుతోందని, అయినప్పటికీ కేంద్రం దిగిరాకపోవడం దారుణమని అన్నారు. దీక్షల్లో ఎం.దివ్య, కె.గౌరి, పి.దుర్గ, ఎ.లక్ష్మి, లండా ఎర్రమ్మ, రమ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గండి నాయనబాబు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆధార్ కార్డు తీసుకుని పదేళ్లు దాటిన వారంతా ప్రస్తుతం అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ రెండో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా బ్యాంక్ ఖాతా, సిమ్ కార్డ్, వివిధ ఉపకార వేతనాలు, ఆదాయపు పన్ను, బ్యాంకు రుణాలు, ఒక దేశం ఒక రేషన్ కార్డు కింద దేశంలో ఎక్కడైనా సరుకులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అప్‌డేట్ చేసిన ఆధార్‌తో పొందవచ్చని తెలిపారు. ఏదైనా అడ్రస్ ప్రూఫ్, ఐడెంటిటీ ప్రూఫ్‌తో దగ్గరలోని ఆధార్ కేంద్రం, మండల ప్రధాన కేంద్రంలోని సచివాలయం, బ్యాంక్, పోస్ట్ ఆఫీసుల్లోగానీ, వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లోగానీ అప్‌డేట్ చేసుకోవచ్చన్నారు. జూన్ 14 వరకు ఆన్‌లైన్‌లో ఆధార్ అప్‌డేట్ ఉచితమని పేర్కొన్నారు. ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు నిండి, ఆ పది సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా అప్‌డేట్ చేసినట్లయితే అవసరం లేదని తెలిపారు. జిల్లాలో అప్‌డేట్ చేయని వారు సుమారుగా 4 లక్షల మంది వరకు ఉన్నారని వెల్లడించారు. అడ్రస్ ప్రూఫ్ లేనట్లయితే వారి సచివాలయంలో రూ.20 చెల్లించి సర్టిఫికెట్ పొందవచ్చని తెలిపారు. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రతి ఒక్కరూ ఆథరైజ్డ్ ఆధార్ సెంటర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో డిఎల్‌డిఒ పూర్ణిమాదేవి, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ సత్యనారాయణ, యుఐడిఎఐ రీజినల్ మేనేజర్ గిరిధర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పలు రైళ్ల దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని గన్నవరం - ముస్తబడ - గుణదల సెక్షన్‌లో ఆధునికీకరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో పలు రైళ్లను దారిమళ్లించారు. ఈ రైళ్లు నిడదవోలు - ఏలూరు - విజయవాడ మార్గంలో కాకుండా నిడదవోలు - భీమవరం టౌన్ - గుడివాడ -విజయవాడ మీదుగా నడుస్తాయి. 17240 విశాఖపట్నం-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 22, 23 తేదీల్లోనూ, 13351 ధన్‌బాద్- అలెప్పి బొకారో ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 21 ,22 తేదీల్లోనూ, 12889 టాటానగర్ - ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 21న, 18637 హటియా-ఎస్ఎంవి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 22న మళ్లించిన మార్గంలో నడుస్తాయని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : BHEEMUNIPATNAM
E.P.No. 25/2021 in Dispute No. 237 / 2013

Between:
M/s. Margadarsi Chit Fund (P) Ltd., Rep. by its Branch Manager, Dabagardens, Visakhapatnam . . . Decree Holder
And:
Y.Eswara Rao and others . . . Judgement Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by on order of the court named above, the property of 6th Judgment debtor by name Utti Venkata Durga Bhavani,D/o. Sri. Chiranjeevi Rao, in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above execution petition for a sum or Rs.25,73,675/- (excluding publication charges and battas) up to date of sale in the aforesaid dispute against the 6th judgment debtor mentioned above.

Public are hereby informed that the sale will be held between 10-30 AM to 5 PM on 12-06-2023 at public court i.e., Honourable Prinicipal Junior Civil Judge, Bheemunipatnam.

At the sale the public are generally intend to bid either personally or by duly authorized agent subject to terms and conditions to sale which may be had from the counsel for the Decree Holder whose address particulars are furnished herewith.

SCHEDULE PROPERTY

All that site measuring an extent of 27 square yards being an undivided and unspecified share out of total extent of 867 square yards together with residential flat no. 204, with a plinth area of 980 sft (including common areas and balconies) in the first floor of "Sai Simhadri Enclave" in plot nos. 32, 33 and 34 approved by VUDA Vide L.P.No. 11/86 of RC No. P-11 situated at Saramasakthi Nagar, Covered by S.No. 81/2 to 5, 8 to 14 & 87/1 and 2 of Chinamushidivada Village, within limits of Greater Visakhapatnam Municipal Corporation are and registration vide Doc No. 2133/2009 dated 14-09-2009 of Sub-Registrar of Pendurthy, Visakha patnam and bounded as follows:

Total Apartment Building Boundaries
East : Plot No.s 27, 28 and 29
West : 40 feet road
South : Plot No. 31
North : Plot No. 35

Boundaries of Residential Flat No. 204
East : Common corridor after that Flat No. 203
South : Lift and Flat No. 206
West : Open Space
North : Flat No. 202

Measurement of Flat No. 204
Extent built about 980 Sft inculding common areas and balconies
Property worth : Rs. 24,50,000/-
Decree Holder Value: Rs.13,00,000/-
Ameen Value : Rs. 22,00,000/-
Value of 6th Judgment Debtor did not furnish the same.

PPS ASSOCIATES
Y.SUJATHA, P.MURALI GOPAL
J.V.PREMA SAI Advocates
D.No. 49-19-20, Lalithanagar, Visakhapatnam-16. **Cell: 9701862649, 9848320248 9848695558**

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT ANAKAPALLE
E.A.333/2023 in E.A.260/2022 & E.A. 260/2022 in E.P.29/2014 in O.S.142/2006

Between:
Sri Sri Sri Raghavendra Swamy Colony Sankshema Sangham
Rep., by its Authorised members Pinninti Ramakrishna Rao and Gandi Kanaka Raju & 152 others …Petitioners/3rd Parties
And:
Bheesetti Krishna Appa Rao & 12 others …Respondents

NOTICE

To
R-10: M/s. V. Ramamurthy & Sons,
Office at D.No.36-46-37
Kancharapalem, Visakhapatnam-530008

The above named petitioners filed the above E.A.260/2022 to declare them as the rightful owners of their respective plots having absolute rights, Ownership, possession, enjoyment and interest on their respective schedule plots developed in the E.P. schedule property by determining all the questions relating to execution, registration of sale deed, delivery of possession of the E.P.29/2014 Schedule property for the decree passed by this Hon'ble Court in O.S.142/2006 and To declare that the Decree obtained in O.S.142/2006 is annulled and void and not enforceable under law and to declare the sale agreement dt:12-02-1989 is not enforceable and void under law. The above named petitioners also filed two separate applications vide E.A.333/2023 for adding of L.R.'s of Penumatsa Appala Raju, i.e., R2 and another application for adding of L.R.'s of V. Madhusudhan Rao, and the Hon'ble Court was pleased to order issuance of notice to you by way of substituted service of summons i.e., Paper publication as the partners of the said firm have intentionally avoided service of notice. Your firm represented by its partners are hereby summoned to appear before the above mentioned court on **12-05-2023** at **10.30 A.M.** in person or through an Advocate or else the matter will be heard and determined in your absence.

P.SUBBA REDDY, G. SATYAM NAIDU & N. PUSHPASRI
Advocates
Visakhapatnam, Cell: 7386239666

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM
I.A. 47/2023 in O.S.195/2019

Between:
Sri Sena Nalini Kanth .....Petitioner/ 3rd Defendant
And:
Sri Pilla Vijaya Krishna Patrudu & 6 others ..... Respondents

NOTICE

To,
R-5 : Sri Pilla Siddardha Sagar, S/o. Pilla Vijaya Krishna Patrudu, House No.2-9, Pendurthi Mandal, Gurrampalem, Visakhapatnam.
R-7: Blue Sea Ventures LLP, Rep. by it's Authorised Signatory i.e. Sri Idupulapati Srinivasa Rao, S/o. late Radhakrishna Murthy, C.B.M.Compound, Visakhapatnam.

Notice is hereby given that the above named petitioner/3rd defendant instituted the above I.A.47/2023 to add and implead R-5 & R-7 as necessary parties to the above suit proceedings. The said I.A. 47/2023 stands posted to **01-05-2023** for your notice.

You are therefore hereby called upon to appear at **10:30 A.M.** on **01-05-2023** either in person or through your Advocate(s) able to answer the above I.A. failing which the matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
P.S.N. RAJU,
ARVIND DESHMUKH
Advocates, Visakhapatnam.
Cell: 98480 20777

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.23/2023

Between:
Duppala Surya Prakash Venkata Rao ... Plaintiff
And:
Smt. Panchoti Prasuna and 7 others ...Defendants

SUMMONS

To,
D-5 : Abbi Reddy,
S/o. late Gurivi Reddy,
Hindu, aged 50 years,
R/at. Flat No.209,
KSR Valley,
R & B Junction,
Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for permanent injunction and the same stands posted to **05-05-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

(By Order of the Hon'ble Court)
K. DAKSHINA MURTHY (K.D.M),
Advocate
Visakhapatnam,
Cell : 98481 46393

IN THE HONOURABLE COURT OF THE VIth ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.No. 172 / 2022
O.S. No. 1213 / 2009

Between:
Umaraju Sagi . . . D.Hr
And:
K.Srinivasa Rao ... J.Dr.

NOTICE

JDR
Kunapureddy Srinivasa Rao,
S/o. Lae Ankala Rao,
D.No. 49-54-6/7, B.S. Layout,
Seethammadhara, Visakhapatnam.

పైనెంబరు అమలును మీ నుండి రూ.14,03,414/- వసూలు నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు కేసునందు రూలు 22 నోటీసు మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం తే:12-5-2023దీకి వాయిదా అయివున్నది. కావున **తే: 12-5-2023దీన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పుగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

(By Court Order)
L.SATYANARAYANA
Advocate,
D.No. 10-4-20, Ramnagar,
Visakhapatnam.
Cell : 9440584322
Visakhapatnam.
Dt. 21-4-2023

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.574 / 2022

Between:
Smt. Pancheti Pydamma ...Plaintiff
And|¯Ÿ
Sri Chiranjeevi Tanikonda ...Defendant

SUMMONS

To,
The Defendant :
Sri Chiranjeevi Tanikonda,
S/o. Dayanandam Tanikonda,
R/at. D.No.8-1-11, Flat No.203,
Koteswaram Bhavan,
University Road, Siripuram Area,
Chinawaltair, Visakhapatnam-03

Please take notice that the above named plaintiff filed the above O.S.574/2022 against you for cancellation of Un-Registered Agreement dt.26-11-2021 executed in between the plaintiff and the defendant this Hon'ble Court was pleased to order notice to the defendant and the matter stands posted to **10-05-2023** for your appearance. On that day you personally or through your authorized representative or through your Advocate should appear before the above Court on **10-05-2023** at **10:30 A.M** failing which you will be set exparte and the matter will be decided in your absence in the Court of law.

K. SAILESH PRASAD,
Advocate Visakhapatnam.
Cell : 9848192241.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 53/2022 in O.S. 574/2022

Between:
Smt. Pancheti Pydamma ...Petitioner/Plaintiff
And:
Sri Chiranjeevi Tanikonda ...Respondent/Defendant

NOTICE

To,
The Respondent :
Sri Chiranjeevi Tanikonda,
S/o. Dayanandam Tanikonda,
R/at. D.No.8-1-11, Flat No.203,
Koteswaram Bhavan,
University Road, Siripuram Area,
Chinawaltair, Visakhapatnam-03

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A.53/2022 in O.S.574/2022 against you for granting interim injunction not to alienate the petition schedule property to any 3rd parties till the disposal of the suit this Hon'ble Court was pleased to order notice to the respondent/defendant and the matter stands posted to **10-05-2023** for your appearance. On that day you personally or through your authorized representative or through your Advocate should appear before the above Court on **10-05-2023** at **10:30 A.M** failing which you will be set exparte and the matter will be decided in your absence in the Court of law.

K. SAILESH PRASAD,
Advocate, Visakhapatnam.
Cell : 9848192241.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 54/2022 in O.S. 574/2022

Between :
Smt. Pancheti Pydamma ...Petitioner/Plaintiff
And:
Sri Chiranjeevi Tanikonda ...Respondent/Defendant

NOTICE

To,
The Respondent :
Sri Chiranjeevi Tanikonda,
S/o. Dayanandam Tanikonda,
R/at. D.No.8-1-11, Flat No.203,
Koteswaram Bhavan,
University Road, Siripuram Area,
Chinawaltair, Visakhapatnam-03

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A.54/2022 in O.S.574/2022 against you for I.A.54/2022 for granting interim injunction not to sub lease the petition schedule property to any 3rd parties till the disposal of the suit by the respondent/defendant this Hon'ble Court was pleased to order notice to the respondent/ defendant and the matter stands posted to **10-05-2023** for your appearance. On that day you personally or through your authorized representative or through your Advocate should appear before the above Court on **10-05-2023** at **10:30 A.M** failing which you will be set exparte and the matter will be decided in your absence in the Court of law.

K. SAILESH PRASAD, Advocate
Visakhapatnam. **Cell : 9848192241**

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 69/2023 in O.S. 23/2023

Between:
Duppala Surya Prakash Venkata Rao ...Petitioner/Plaintiff
And:
Smt. Panchoti Prasuna and 7 others ...Respondents/Defendants

NOTICE

To,
R-5 : Abbi Reddy,
S/o. late Gurivi Reddy,
Hindu, aged 50 years,
R/at. Flat No.209,
KSR Valley, R & B Junction,
Visakhapatnam.

Please take notice that the above named petitioner/plaintiff have filed an application I.A.69/2023 in O.S.23/2023 for temporary injunction and the same stands posted to **05-05-2023** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

(By Order of the Hon'ble Court)
K. DAKSHINA MURTHY (K.D.M),
Advocate
Visakhapatnam,
Cell : 98481 46393

పాలనా సౌలభ్యానికి సచివాలయాలు

ప్రజాశక్తి-పద్మనాభం : ప్రజలకు అందుబాటులో మెరుగైన సేవలు అందించడానికి, పాలనా సౌలభ్యానికి సచివాలయ వ్యవస్థను వైసిపి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని మాజీమంత్రి , స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని కోరాడలో రూ.45లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సచివాలయాలు, ఆర్‌బికెలు, ఆరోగ్యకేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లతో ప్రభుత్వ పాలన, సేవలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోగడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిచడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, సర్పంచ్ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుతో పాండ్రంగిలో గ్రామసభ

ప్రజాశక్తి-పద్మనాభం : అంబేద్కర్ జయంతి రోజున ఈ నెల 14న అన్ని గ్రామపంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించి, అభివృద్ధి, సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను పాటించక మండలంలోని పాండ్రంగిలో మొక్కుబడిగా గ్రామసభనిర్వహించాలని స్పందన ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించారు. గ్రామపంచాయతీ ఒకటో వార్డు సభ్యుడు మహంతి అప్పలనర్స కలెక్టరేట్ స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం ఇఒపిఆర్‌డి ఎం.ఉషారాణి ప్రత్యేక పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు.

రూ.2 లక్షలతో పూడికతీత పనులు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో రాజా వెంకటపతిరాజు చెరువు పరిధిలోని సాగునీటి కాలువల్లో పూడికతీత, అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. రాజా వెంకటపతిరాజు చెరువు కిందున్న సాగునీటి కాలువల్లో పిచ్చిమొక్కలు పెరగడంతోపాటు పూడికలు పేరుకుపోవడంతో ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్థితి ఉందంటూ స్థానిక రైతులు ఎంపిపి కె.రాంబాబుకు విన్నవించారు. దీనిపై ఎంపిపి స్పందించి రూ.రెండు లక్షల మండల పరిషత్ నిధులను కేటాయించడంతో వాటితో పూడికతీత పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి సత్యనారాయణ.బి ఎర్రినాయుడు.కె శ్రీను. పాల్గొన్నారు.

పేపరు కవర్లు వాడకంపై అవగాహన

పేపర్ కవర్లు పంపిణీ చేస్తున్న 'ఓ క్రిడ్జి' విద్యార్థులు

ప్రజాశక్తి -తగరపువలస : ప్లాస్టిక్ సంచులు, కవర్ల వాడకం వల్ల కలిగే అనర్థాలపై స్థానికులకు స్థానిక ఓ క్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు బదులుగా పేపరు, గుడ్డ, నారతో తయారు చేసిన సంచులను వాడాలని వివరించారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా పేపర్ కవర్లను వాడతామని ప్రతిజ్ఞ చేశారు. తాము సొంతంగా తయారు చేసిన 500లకు పైగా పేపరు కవర్లను స్థానిక దుకాణదారులకు ఓ క్రిడ్జి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ పాఠశాల విద్యార్థులు చూపిన చొరవను ఓక్రిడ్జి స్కూల్ ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి అభినందించారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి -కంచరపాలెం : కంచరపాలెం జిల్లా ఉపాధి కల్పనకార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని జిల్లా ఉపాధి కల్పనాధికారి సిహెచ్ సుబ్బిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఇఒ ఉమాదేవి ప్రారంభించిన జాబ్‌మేళాలో 10 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 234 మంది హాజరు కాగా, వారిలో 142 మందిని వివిధ ఉద్యోగాలను ఎంపిక చేశారన్నారు.

భూరక్షణ అందరి బాధ్యత / జివిఎంసి జోన్ -5 కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

కంచరపాలెంలో నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి -కంచరపాలెం : భూమిని రక్షించుకోవడం ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని జివిఎంసి ఐదో జోన్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా శుక్రవారం 53వ వార్డు జాకీర్ హుస్సేన్ నగర్, పార్వతీనగర్ తదితర ప్రాంతల్లో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. సమీప పార్క్‌లో మొక్కలను నాటారు ఈ సందర్భంగా జెడ్‌సి మాట్లాడుతూ పంచభూతాలలో మానవాళి జీవనానికి ముఖ్యమైన నీరు, గాలి, భూమి కాలుష్యకోరల్లో చిక్కుకుని మానవాళి మనుగడను ప్రశ్నార్థరం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణాన్ని, భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను సచివాలయ కార్యదర్శి, సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ తిరుమల తులసీ, సచివాలయ శానిటేషన్ కార్యదర్శి భవానీ, సూపర్‌వైజర్లు అమీనా, రామారావు జాకీర్ హుస్సేన్ నగర్ అధ్యక్షులు మున్నా, కార్యదర్శి వలి, భాషా పాల్గొన్నారు.

నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసరాలు

నిత్యావసరాలు అందజేస్తున్న గురునాథ్

ప్రజాశక్తి -పిఎం పాలెం : ప్రజా సేవలో తనకంటూ ముద్ర వేసుకున్న కెవిఆర్ క్యాటరింగ్ అధినేత, పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరే గురునాథ్, రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిములకు నిత్యావసరాలను అందించి తన ఔదార్యాన్ని చాటకున్నారు. ఆరవ వార్డు పీఎంపాలెం గాయత్రినగర్‌లో నివాసముంటున్న 50 పేద ముస్లిం కుటుంబాలకు ఐదు కేజీలు బియ్యం, పంచదార, గోధుమపిండి, సేమియా, జీడిపప్పు, కిస్మిస్‌ను అందించారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు జ్యోతి ప్రజ్వళనతో ప్రారంభించిన కార్యక్రమంలో ఆరవ వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పిఎస్.నాయుడు, జి.ఆనందబాబు, సన్యాసిరావు, నాగేశ్వరరావు, రెడ్డి సత్యనారాయణ, బలరాం, సర్వదేవుళ్ళు, గిరి, బబ్బెలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం కాలనీలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

ఆదర్శ విద్యార్థులకు ఐసిఐసిఐ బ్యాంకు ఉద్యోగాలు

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో కాలేజీ ప్రతినిధులు

ప్రజాశక్తి- పెందుర్తి : ఐసిఐసిఐ బ్యాంకులో 'రిలేషన్ షిప్ మేనేజర్' పోస్టులకు స్థానిక ఆదర్శ డిగ్రీ కాలేజీకి చెందిన 15మంది విద్యార్థులు ఎంపికయ్యారని కాలేజీ ప్రిన్సిపల్ ఎన్ఇ ఫ్లోరా తెలిపారు. ఈనెల 20, 21 తేదీలలో కాలేజీలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో 300 మంది విద్యార్థులు హాజరు కాగా, 15 మందిని ఎంపిక చేశారన్నారు.ఆదర్శ డిగ్రీ కాలేజీలో ప్రతి నెలా జాబ్‌మేళా నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాల కల్పనలో ఆదరశ కాలేజీ ఎపుడూ ముందుంటుందని కాలేఈజ సెక్రటరీ, కరస్పాండెంట్ టి.థియోఫిలస్ అన్నారు. జాబ్ మేళాలో ఎఒ రవి బాబు, డాక్టర్ బల్బాన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆలయం పేరుతో జీవనోపాధిని హరించారు...'

న్యాయం చేయాలని నిరుపేద వేడుకోలు

ఆలయం కోసం చదును చేసిన స్థలంలో హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి - పిఎం పాలెం: ఆలయ నిర్మాణం పేరిట కొన్నేళ్లుగా తన ఆధీనంలో ఉన్న భూమిని పరదేశీపాలేనికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ గ్రామానికి చెందిన ఆశి గురుమూర్తిరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తాను పెంచిన టేకు, నీలగిరి తదితర చెట్లను ధ్వంసం చేసి, చదును చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తనకు నష్టపరిహారం ఇప్పించడంతోపాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.

విశాఖ రూరల్ మండలం పరదేశిపాలెం రెవెన్యు పరిధిలో కంబాల కొండ రిజర్వ్ ఫారెస్టు చెందిన సర్వే నెంబరు 56లో సుమారు 4.40 ఎకరాల గెడ్డపోరంబోకు భూమి ఉంది. అందులో 50 సెంట్లు భూమి 1990నుంచి తన అనుభవంలో ఉందని, అడంగల్‌లో తనపేరిట 30సెంట్లు భూమి కూడా నమోదై ఉందని గురుమూర్తిరెడ్డి అంటున్నాడు. దీనికి భూమి శిస్తులు కూడా తాను చెల్లిస్తున్నానన్నారు. అడంగల్‌లో ఉన్న 30సెంట్లుతోపాటు తన అధీనంలో ఉన్న భూమికి డీపట్టా ఇప్పించాలని కొన్నేళ్లుగా రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకుంటున్నట్లు తెలిపాడు. తన స్వాధీనంలో ఉన్న భూమిలో అటవీశాఖ పంపిణీ చేసిన నీలగిరి, టేకు ఇతరత్రా చెట్లను పెంచి జీవనాధారం పొందుతున్నానని ఆశి గురుమూర్తి రెడ్డి అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్మాణం పేరిట తాను వేసిన నీలగిరి, టేకు తదితర రు. 50వేలు విలువ చేసే చెట్లు కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని గురుమూర్తి రెడ్డి కోరుతున్నారు. ఈ మేరకు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

కాగా ఇదే గురుమూర్తిరెడ్డి అధీనంలో ఉన్న భూమిలోని 15 సెంట్లు స్థలంలో ఆలయ నిర్మాణానికి పరదేశిపాలెనికి చెందిన కొందరు వ్యక్తులు పూనుకున్నారు. టేకు, నీలగిరి తదితర చెట్లు ధ్వంసం చేసి ప్రొక్లెయినర్‌తో చదును చేస్తున్నారు. దీనిపై స్థానికుల ఫిర్యాదు మేరకు సచివాలయ విఆర్‌ఒలు యువరాజ్, హర్ష, అప్పలరాజు తదితరులు శుక్రవారం భూమిని సందర్శించారు. రెవెన్యూ రికార్డుల్లో గెడ్డవాగుగా నమోదై ఉండడంతో ప్రభుత్వ భూమిగా నిర్ధారించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన రెడ్డి కారయ్య (53) కోనేటి చెరువు వద్ద పొలంలోకి పశు గ్రాసానికి వెళ్తున్నాడు. ఈ సమయంలో తెగిపడి ఉన్న కరెంటు వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు రెడ్డి శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -ములగాడ : శ్రీహరిపురం పిలకవానిపాలెం రహదారిలో కారు ఢీకొనడంతో బైకిస్టు. గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. పిలకవానిపాలేనికి చెందిన శ్యాం అతి వేగంగా కారుపై వెళుతూ బైకిస్ట్‌ను ఢీకొట్టి పరారయ్యాడు. స్థానికులు వెంబడించి ప్రమాదానికి కారణమైన శ్యామ్‌ను పట్టుకుని గాజువాక పోలీసులకు అప్పగించారు. గాయపడ్ని వ్యక్తిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిచారు. గాజువాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్ సిగ్నల్ పాయింట్ సమీపంలో శుక్రవారం ఉదయం ఆటో అదుపుతప్పి కాలువలోకి బోల్తా పడింది. ప్రమాదసమయంలో ఆటోలో ప్రయాణికులెవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆటో డ్రైవర్ కూడా సురక్షితంగా బయటపడ్డారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

మజ్జిగను అందజేస్తున్న మాతృశ్రీ సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి -పిఎం పాలెం : మాతశ్రీ బిల్డర్స్ అధినేతలు పివిఆర్ బ్రదర్స్, మాతృశ్రీ బిల్డర్స్ ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీరామ బుద్ధ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మధురవాడ బక్కన్నపాలెం 80అడుగుల రోడ్డులో మాతృశ్రీ బిల్డర్స్ నిర్మిస్తున్న నూతన వెంచర్ ఆవరణలో మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. వేసవికాలంలో ఎండ దెబ్బకు అల్లాడే ప్రజలు, కార్మికుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు మాతృశ్రీ సంస్థల అధినేత పోతిన శివ తెలిపారు. గడచిన ఐదేళ్లుగా తమ సంస్థల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే చలివేంద్రం ఏర్పాటు అని వెల్లడించారు. కార్మికులు పాదచారులు, వాహనదారులకు వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు, తలపానీయాలు అందిస్తామన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

బహుమతులు అందజేస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ : ఈ నెల22న ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణశాస్త్ర విభాగంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ బహుమతులు అందజేశారు. వారం రోజులుగా నగరంలోని శ్రీసత్యసాయి విద్యాలయం, సెయింట్ జేమ్స్ పాఠశాల, ప్రెసిడెన్సియల్ పాఠశాల, పొల్లాక్ స్కూల్ విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు పోటీల కార్యదర్శి డాక్టర్ కె.సురేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, గీతం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, గీతం వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమస్యల స్వాగతం

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి- భీమునిపట్నం : మూడోవార్డులో శుక్ర వారం పర్యటించిన జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మకు స్థానికులు సమస్యలతో స్వాగతించారు. స్థానిక మినీ క్రికెట్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డంతా జలమయమై నానా ఇబ్బందులు పడుతున్నామని వైసిపి మూడో వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గంట స్తంభంలోని గడియారం వినియోగంలోకి తేవాలని కోరారు. స్థానిక ఫిష్ మార్కెట్లో కనీస సదుపాయాలు కల్పించాలని, బీచ్ వద్ద రక్షణగోడ నిర్మించాలని, షాపింగ్ కాంప్లెక్స్ పునర్నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, వైసిపి నేతలు గుండాసు మధు నాయుడు, ఎం లక్ష్మణరావు, పి మధు పాల్గొన్నారు

ఎఆర్ హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన ఎస్‌పి

ఎఆర్ హెడ్‌క్వార్టర్‌ను సందర్శిస్తున్న ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి - ఆరిలోవ : జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటిసారిగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసు హెడ్‌క్వార్టర్‌ను జిల్లా ఎస్‌పి కెవి.మురళీకృష్ణ శుక్రవారం సందర్శించారు. హెడ్ క్వార్టర్‌లోని పరిపాలన భవనం, ఆయుధాగారం, డాగ్ స్క్వాడ్, మోటారు వాహనాలు, బిడి. టీం, కళ్యాణమండపం, ఆసుపత్రిని, హోంగార్డ్ కార్యాలయాన్ని సందర్శించారు. సంబంధిత విభాగ అధికారులను, వారు చేస్తున్న విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చిన ఎస్‌పి మురళీకృష్ణకు డిఎస్‌పి పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (పరిపాలన) బి.విజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు ఆర్‌వివిఎస్‌ఎస్. చంద్రశేఖర్, బి.రామకృష్ణారావు, ఎం.సతీష్, కె.వెంకటరావు, ఎంటిఒ. ఎం.ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

24న జైభారత్ సత్యాగ్రహ సభ

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నేత ముత్యాలు

ప్రజాశక్తి -గాజువాక : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, నిరంకుశధోరణితో వేధింపులకు నిరసనగా ఎఐసిసి పిలుపుమేరకు ఈ నెల 24న విజయవాడ జింఖానా మైదానంలో నిర్వహించే జైభారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జెర్రిపోతుల ముత్యాలు పిలుపునిచ్చారు. ఈమేరకు చలో విజయవాడ ఆందోళన వాల్‌పోస్టర్లను గాజువాకలో ఆవిష్కరించారు. ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సారధ్యంలో నిర్వహించే జైభారత్ సత్యాగ్రహ మహాసభకు గాజువాక నుంచి పెద్దఎత్తున పార్టీ నేతలు, కార్య కర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ నేతలు కొవిరి కోదండరావు, సియ్యాద్రి అప్పారావు, యరబాల భూలోక, కొత్తపల్లి పెంటయ్య, కట్టా అప్పారావు, సనివాడ హరిబాబు, రాంబాబు, రాజు ఆనంద్ ప్రసాద్ షణ్ముఖ, షరీఫ్ పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో పని చేయాలి

'ఎన్ఆర్ఐ' గ్రాడ్యుయేషన్ డేలో హెల్త్ వర్సిటీ విసి డాక్టర్ బాబ్జీ

వైస్ ఛాన్సలర్ నుంచి పట్టా, సర్టిఫికెట్ అందుకుంటున్న డాక్టర్ అనన్య

ప్రజాశక్తి - తగరపువలస : వైద్యాన్ని వృత్తిగా ఎంచుకున్న వారంతా సేవా దృక్పథంలో పనిచేయాలని డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ వర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ కోరుకొండ బాబ్జి అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్ఆర్ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య కళాశాల ఆడిటోరియంలో మూడో గ్రాడ్యుయేషన్ డేను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. వైద్యవిద్య పూర్తి చేసుకున్న 2017-18 బ్యాచ్ విద్యార్థులకు వైద్యపట్టాలను అందజేశారు .ఈ సందర్భంగా విసి డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ, ఆసుపత్రి దేవాలయం వంటిదని, వైద్యవృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, దానికి తగ్గట్టుగానే వైద్యులు, వైద్యవిద్యార్థులంతా వ్యవహరించాలని కోరారు. ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలున్నాయన్నారు. సరైన లక్ష్యం, ప్రణాళికతో పనిచేస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చన్నారు. వచ్చేఏడాది రాష్ట్రంలో మరో 17వైద్యకళాశాలలు ఏర్పాటు కానున్నాయన్నారు.. ప్రత్యేక అతిథి, విశ్రాంత ఐపిఎస్ అధికారి, ఎఎస్ఇఎస్ యాజమాన్య ప్రతినిధి ఎస్ రవీంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధామాధవ్ త్రిపాఠి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బెస్ట్ ఔట్ గోయింగ్ డాక్టర్‌గా కె అనన్యకు ఆరు ఉత్తమ పతకాలు అందజేశారు. ఎఎస్ఇఎస్ సిఇఒ కె నిరంజన్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ శ్రీధర‌రెడ్డి, ఎఎస్‌హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.కృష్ణమూర్తి శాస్త్రి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బివిఎస్ రత్న కుమారి, అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె శ్రీరామకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సీబా ఫ్రాన్సిస్, వైద్య కళాశాల పరిపాలనా విభాగం అధికారి పి.శివప్రసాద్, హెచ్ఒడిలు, సిబ్బంది పాల్గొన్నారు

దాతల సాయంతో లయన్స్ కేన్సర్ ఆసుపత్రి అభివృద్ధి

రూ.1.50 లక్షల విరాళం అందించిన వైశాఖి లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు కమల

ప్రజాశక్తి- సీతమ్మధార :నగరంలోని లయన్స్ కేన్సర్ ఆసుపత్రి సేవలు మరింత విస్తృతం కావాలని వైశాఖీ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లింగం కమలానాగిని అన్నారు. శుక్రవారం నగరంలోని లయన్స్ కేన్సర్, జనరల్ ఆసుపత్రినిసందర్శించారు. తన మాతృమూర్తి పోతినేని లక్ష్మి పేరిట లయన్స్ కేన్సర్ ఆసుపత్రికి రూ.1.50లక్షల విరాళం అందించారు. రోగులకు చిరునవ్వుతో అందిస్తున్న సేవలను చూసి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కమలానాగిని మాట్లాడుతూ కేన్సర్ ఆసుపత్రికి అధునాతన వైద్యపరికరాలు సమకూర్చుకునేందుకు, ఇతర అభివృద్ధి పనులకు తనవంతు సాయం అందిస్తానని, దాతలూ సహకరించాలని కోరారు. ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ లయన్ డాక్టర్ వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అధునాతన లేబొరేటరీ, మెడికల్, స్కానింగ్, కేన్సర్ చికిత్స సదుపాయాలతో లయన్స్ కేన్సర్ ఆసుపత్రిలో 24గంటలూ వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.ఈ సందర్భంగా వైశాఖి లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఎ. సుశీలా నాగరాజ్, సిహెచ్. విజయలక్ష్మి, తదితరులను ప్రత్యేకంగా అభినందించారు.

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించాలి

ధర్నా చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : న్యాయవాదులపై దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోనూ దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టే విధంగా న్యాయవాదులకు రక్షణ చట్టం బిల్లును ముసాయిదా సిద్ధం చేసి ఆర్డినెన్స్ జారీ చేసి శాసనసభలో చట్టంగా రూపొందించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ విశాఖపట్నం యూనిట్ నేతలు కోరారు. శుక్రవారం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు రక్షణ చట్టం రూపొందించాలని, మహిళ న్యాయవాదులకు రెస్ట్ రూములు ఏర్పాటుకు చేయాలని, విశాఖపట్నంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు బిల్డింగును వెంటనే పనులను పూర్తిచేసి, మౌలిక వసతులు కల్పించి ప్రారంభించాలని కోరారు. న్యాయవాదుల రక్షణ చట్టం విషయమై తీర్మానం చేసి దీనిపై న్యాయవాదులతో సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు అధ్యక్షులు బి.వి.రామాంజనేయరావు, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు, చట్ల ఆనంద రెడ్డి, కార్యదర్శి బగాది తులసీదాస్ తెలిపారు. న్యాయవాది పలక శ్రీరామ్మూర్తి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

సెవెన్ హిల్స్‌లో కాలేయ మార్పిడి విభాగం

మాట్లాడుతున్న డాక్టర్ టామ్ చెరియన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో కాలేయ మార్పిడి విభాగం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ హాస్పిటల్ సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు, చీఫ్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడారు. విశాఖ మహా నగరంతో అనుబంధం ఏర్పడినందుకు గర్వపడుతున్నామన్నారు. యూరప్‌లోని పాశ్చాత్య కేంద్రాలకు సరిసమానంగా లివర్ చికిత్సా ఫలితాలు ఉంటున్నాయని, 90 శాతం విజయాలు దక్కుతున్నాయని తెలిపారు. అనంతరం సెవెన్ హిల్స్ హాస్పిటల్ వింగ్ కమాండర్, సిఇఒ ఎంకె.బోస్ మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. నిజాయితీగా, అంకితభావంతో, నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో మూత్ర పిండాల మార్పిడి చికిత్సను ప్రప్రథమంగా ప్రారంభించి రెండు దశాబ్దాల కాలంలో 900కిపైగా మూత్ర పిండాల మార్పిడి చికిత్సలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆసుపత్రి ప్రగతిని వివరించారు.

'భీమ'లో అక్షర తృతీయ ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 22 అక్షర తృతీయ మహోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఆశీల్‌మెట్ట వద్దనున్న భీమ జ్యూయలర్స్ ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు ఆ సంస్థ బ్రాంచ్ మేనేజర్ కృష్ణ భాస్కర్ శుక్రవారం తెలిపారు. అక్షయ తృతీయ సందర్భంగా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభమైందని, ఈ అడ్వాన్స్ బుకింగ్ చేసుకునే వినియోగదారులు పది శాతం నగదు ముందస్తుగా చెల్లించినట్లయితే ఆరోజు బంగారం ధరకే బంగారం ఎప్పుడు కొనాలన్నా లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా బంగారు ఆభరణాల తరుగు 2.5 శాతం నుంచి ప్రారంభమవుతుందని, ప్రతి గ్రాము బంగారం కొనుగోలుపై రూ.250 వరకూ తగ్గింపు ఇస్తామని అన్నారు. తమ వద్ద ఎన్నో నూతన మోడల్స్, వెరైటీలు అందుబాటులో ఉన్నాయని, విశాఖ ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఆస్కార్ ఫిలిం ఫెస్టివల్ ప్రారంభం

మాట్లాడుతున్న ప్రకాశరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆస్కార్ అకాడమీ అవార్డు పొందిన చిత్రాలను ప్రదర్శించే ఆస్కార్ ఫిలిం ఫెస్టివల్‌ను శుక్రవారం పౌరగ్రంథాలయంలో ప్రారంభించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఫెస్టివల్‌ను సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్, నరవ ప్రకాశరావు, సీనియర్ నటుడు ఎస్‌కె మిశ్రా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
అనంతరం పలువురు మాట్లాడుతూ :95వ ఆస్కార్ అకాడమీ అవార్డులు అందుకున్న మొదటి మూడు చిత్రాలను ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తామన్నారు. .ఒక తెలుగు సినిమాపాట ట్రిపుల్ ఆర్ సినిమాలోని 'నాటునాటు' పాట అంతర్జాతీయ వేదికపై మెరవడం గొప్ప ఘనత అన్నారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఎలిఫెంట్ విస్పెరర్స్‌కు బెస్ట్ డాక్యుమెంటరీ ఫిల్మ్ అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ .కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన సినిమాలను చూపించడం ద్వారా ప్రేక్షకుల్లో మంచి సినిమాలు చూడాలన్న అభిరుచిని కలిగించాలనే సంకల్పంతో గడచిన 15ఏళ్లుగా ఈ ఫిలిం ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఈ ఏడాది బెస్ట్ డాక్యుమెంటరీ ఫిలింగా ఆస్కార్ అవార్డు అందుకున్న ఎలిఫెంట్ విస్పర్స్ సినిమాను ప్రదర్శించారు..రెండు అనాధ ఏనుగు పిల్లలను ఆదరించిన దంపతుల కథగా తెలిపారు. శనివారం మొదటిఆస్కార్ అవార్డు అందుకున్న 'ఎవ్విరి థింగ్ ఎవ్విరి వేర్ ఆల్ ఎట్ వన్స్' సినిమా ప్రదర్శన ఉంటుందన్నారు. కార్యక్రమంలో బి.చిన్నారావు, డాక్టర్ బాబ్జీ, కాశీ విశ్వేశ్వరరావు, ఎన్ఎడి పాల్,అనురాధ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

ప్రజాశక్తి -గోపాలపట్నం : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, జివిఎంసి 89వ వార్డు నాగేంద్రకాలనీ జంక్షన్ వద్ద మసీదులో ముస్లిం సోదరులకు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, వార్డ్ అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్, తెలుగుదేశం నాయకులు గవ్వ భాస్కర్, కంపర ఆనంద్, ఎం ప్రదీప్, ముస్లిం మతపెద్దలు బాబూజాన్, రెహమాన్ పాల్గొన్నారు.

చెరువులో మట్టి తవ్విన ప్రాంతం ఇదే...

లేఅవుట్‌లోకి తరలించిన మట్టి

పెదపూడి పెద్ద చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

వందలాది ట్రాక్టర్ల తరలింపు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండలంలోని పెదపూడి పెద్ద చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ చెరువు నుండి గ్రామ సమీపంలో వేసిన ఓ ప్రైవేటు లే అవుట్‌లోకి వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. దీంతో చెరువులో పెద్దపెద్ద గొయ్యిలు ఏర్పడి ప్రమాదాలకు తావిచ్చే విధంగా ఉన్నాయని గ్రామస్తుల వాపోతున్నారు. పెదపూడి గ్రామ సమీపంలో సుమారు 60 ఎకరాలకు పైగా విస్తీర్ణం గల ఈ పెద్ద చెరువులో వర్షాకాలంలో పుష్కలంగా నీరు ఉంటుంది. మినీ రిజర్వాయర్‌గా కనిపిస్తుంది. ఈ చెరువు నీటిని ఆధారంగా చేసుకుని దిగువను వందల ఎకరాల సాగు భూమి ఉంది. వర్షాధారం గల ఈ చెరువులో గత కొద్ది రోజులుగా నీరు లేకుండా ఉంది. దీంతో పలువురు మట్టి అక్రమ రవాణాకు చేపట్టారు. ఈ చెరువు ప్రదేశంలోనే గత ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చోడవరం వద్ద శంకుస్థాపన సైతం చేశారు. గత కొద్ది కాలంగా ఎటువంటి నిర్మాణాలు సాగలేదు. పెదపూడి గ్రామం సమీపంలో సీతయ్య పేటకు చెందిన ఓ వ్యాపారి ఎకరం భూమిని కొనుగోలు చేసి లే అవుట్ వేశాడు. సదరు లేఅవుట్‌లో రోడ్ల నిర్మాణానికి సుమారు 500 ట్రాక్టర్ల మట్టిని తరలించి రోడ్లను ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మట్టి తవ్వకాలలో పెద్ద పెద్ద గొయ్యలను జేసీబీలతో పెట్టడంతో వర్షాకాలంలో పశువులు, చిన్నారులు చెరువులో దిగితే ప్రమాదాలు వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో ఈ 60 ఎకరాల చెరువులో వందలాది తుమ్మ, నేరేడు తదితర చెట్లు పుష్కలంగా ఉండడంతో ఆ చెట్లను గ్రామస్తులు అమ్మకం చేసి గ్రామ అవసరాలకు వినియోగించే వారిని గ్రామస్తులు తెలిపారు. మట్టి తవ్వకాల వల్ల పెరిగే అవకాశం లేకుండా పోయిందని, అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టాలని రెవెన్యూ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న జెసి జాహ్నవి

జగనన్న పాల వెల్లువ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న పాలవెల్లువ ప్రయోజనాలను పాడి రైతులకు వివరించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పీఎం కిసాన్ కేవైసీలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి మాట్లాడుతూ అంతర్జాతీయ సిరుధాన్యాల సంవత్సరంలో భాగంగా చిరుధాన్యాలను ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్పర్సన్ పళ్ళ చినతల్లి, సలహా మండలి సభ్యులు గంగు నాయుడు, అచ్చం నాయుడు, రమణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యానవన మార్కెటింగ్, పశుసంవర్ధక, బ్యాంకింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

మామిడి దిగుబడులపై అవగాహన

ప్రజాశక్తి-కె.కోటపాడు : మామిడి దిగుబడిపై కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి పర్యటనలో మెరక ప్రాంత మామిడి రైతులు మామిడి దిగుబడిపై ఆందోళన వెలిబుచ్చారు. ఆ మేరకు రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రాజకుమార్, డాక్టర్ సత్తిబాబు మండలంలోని పాతవలస, సూది వలస, గొట్లాం, మర్రివలస గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం పాత వలసలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముందుగా తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మామిడి పిందెదశలో ఉన్నప్పుడు ఫ్రూట్ కవర్లు తొడగాలని సూచించారు. దీని వల్ల పండ్లకు ఎటువంటి క్రిమి కీటకాలు నాశనం చేయకుండా రక్షణ కలుగుతుందని చెప్పారు. ఎటువంటి పురుగు మందులు వాడనవసరం లేదన్నారు. కాయ సైజు పెరిగి మంచి రంగు పెంచుతుందని, తద్వారా మార్కెట్లో ఈ రకం పండ్లకు మంచి గిరాకీ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఫ్రూట్ కవర్లకు సబ్సిడీ ఇస్తుందని, ప్రతి మామిడి రైతు వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు ఎస్‌వి గణేష్, కిరణ్మయి, పాతవలస సర్పంచ్ జామి శ్రవణ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

సివిల్ సర్వెంట్స్ నిబద్ధతతో పని చేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : సివిల్ సర్వెంట్స్ నిబద్ధతతో పనిచేసి దేశాభివృద్ధికి పాటుపడాలని జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమాజానికి తోడ్పడే విధంగా పనిచేయాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ దాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన చట్టాలను సమర్థవంతంగా అమలు చేస్తే బాధ్యత సివిల్ సర్వెంట్స్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- పరవాడ

సాఫ్ట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న రామ్మోహన్

అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలను స్థానిక సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో బిబిసి తెలుగు న్యూస్ ఎడిటర్ జిఎస్.రామ్మోహన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా సంస్కృతి పాఠశాలలో 15 రకాల క్రీడలలో నిష్ణాతులైన శిక్షకులు ద్వారా తర్ఫీదు ఇవ్వడం అనేది ఒక దృఢ సంకల్పం గల వ్యక్తులు మాత్రమే చేయగలరని తెలిపారు. అంతటి దృఢ సంకల్పంతో ఇన్ని క్రీడలను ప్రోత్సహిస్తున్న పాఠశాల చైర్మన్ పి.సూర్య నారాయణరెడ్డిని అభినందించారు. స్కూల్ చైర్మన్ పి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యొక్క పరిపూర్ణమైన అభివృద్ధి క్రీడలతో ముడిపడి ఉందన్నారు. తమ విద్య సంస్థలో ప్రతి విద్యార్థి తప్పని సరిగా ఒక ఆటలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. మానసిక, శారీరక ఆరోగ్య బాధ్యత విద్య సంస్థ తీసుకొంటే ఆరోగ్యకరమైన భావితరం మనం చూడగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈఓ కె.నిశాంత్, స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు, కోచ్‌లు బి.రాజేష్ కుమార్, మనీష్, బషీర్, జాతీయ స్థాయి ఆటగాళ్ళు హరీష్, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రుషిల్ డెకార్ ముఠా కార్మికులు

17వ రోజుకు రుషిల్ డెకార్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి- అచ్యుతాపురం

తమకు పనులు కల్పించాలని, పాతపద్ధతిలో కూలి చెల్లించాలని కోరుతూ ఎస్ఇజెడ్‌లోని రుషిల్ డెకార్ ప్లైవుడ్ కంపెనీ ఎదుట ఆ కంపెనీ ముఠా కార్మికులు చేస్తున్న ఆందోళన 17వ రోజుకు చేరింది. శుక్రవారం ఆందోళన శిబిరంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తదితరులను కలిసి విన్నవించారు. అయినప్పటికీ రుషిల్ డెకార్ పరిశ్రమ యాజమాన్యంలో ఎటువంటి మార్పు కనిపించలేదు. పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరి వీడకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రతినిధులు కే సోమినాయుడు జి దేముడు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రంలో మౌలిక వస్తువుల కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ డాక్టర్ డాక్టర్ బివి.సత్యవతి అన్నారు. కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన పూడిమడక రోడ్డును వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డును రెండు వందల ముప్పై కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ అనేక రోడ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. కొత్తూరు ఎర్ర చెరువును సుందరీకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంకటరమణ, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, ఎంపిపి గొర్లి సూరిబాబు, సీనియర్ నాయకులు కొణతాల మురళీకృష్ణ, సకల గోవిందు, గైపూరి రాజు, కేయం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి-చోడవరం

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 25 నుండి ఘనంగా నిర్వహిస్తున్నామని సుగర్ ఫ్యాక్టరీ ఎమ్‌డి బి సన్యాసినాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఆవరణలో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 11 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్న సమారాధన, ప్రత్యేక పూజలు తోపాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అకౌంట్ ఆఫీసర్ సత్యనారాయణ, ప్రసాద్, శ్రీనివాసరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సుగర్ ఫ్యాక్టరీ ఎమ్‌డి సన్యాసినాయుడు

నువ్వు పంటపై రైతులతో సమీక్ష

ప్రజాశక్తి-అచ్యుతాపురం : బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం నమూనా ప్రదర్శన క్షేత్రం ఆధ్వర్యాన సమగ్ర నువ్వుల పంట యాజమాన్యంపై హరిపాలెం గ్రామంలో శుక్రవారం రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బీసీడీ కెవికె వ్యవసాయ శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలు పాటించడం ద్వారా నువ్వు పంట ఆశించిన విధంగా చేతికి వచ్చిందని తెలిపారు. బిసిటి భూపరిక్ష శాత్రవేత్త బి.శ్రీహరిరావు, అచుతాపురం మండలం వ్యవసాయ అధికారి శంకర్ గోవింద సమక్షంలో బిసిటి కెవికె ద్వారా ఇచ్చిన వైఎల్‌ఎం-66 నువ్వులు రకం వేసిన పంట దిగుబడిపై సమీక్షించారు. బిసిటి కెవికె వారు ఇచ్చిన చూచనలు అందరూ పాటిస్తే వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిసిటి సామాజిక కార్యకర్త పి.ఎ. నాయుడు, అభ్యుదయ రైతులు బి.దేవి, ఎస్.పరుసరామ్ పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు

వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి- మునగపాక రూరల్

వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మునగపాక పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని తోటాడ పంచాయతీ, గవర్ల అనకాపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సర్పంచ్ దొడ్డి మంగవేణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలు చేరువ అయ్యాయని తెలిపారు. ఎండలు విపరీతంగా మండుతున్న కారణంగా బయటకు వెళ్ళేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అసంపూర్తిగా నిలిచిపోయిన ఆసుపత్రి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : అసంపూర్తిగా నిలిచి పోయిన ఆసుపత్రి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన దేవరాపల్లి ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు నిధులతో ఆసుపత్రి అభివృద్ధి పనులు ప్రారంభించగా, కాంట్రాక్టరుకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో అర్ధాంతంగా పనులు నిలుపుదల చేశారని తెలిపారు. కిటికీలు, తలుపులు, బాత్రూమ్ డోర్లు, ఎలక్ట్రికల్ పనులు అరకొరగా ఉన్నాయని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయని, సౌకర్యాలు లేని ఆసుపత్రిలో రోగులకు వైద్యం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇదే కాంట్రాక్టరు కె కోటపాడు మండలం లంకవానిపాలెం అసుపత్రి పనులు కూడా చేయడం చేశారని, దాని బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. అరకొర సౌకర్యాలతో వైద్యం అందించాలని సిబ్బందిని కొరడంలో అర్థం లేదన్నారు. తక్షణమే కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించాలని, నిర్మాణ పనులు పూర్తి చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులు

ప్రజాశక్తి-వడ్డాది

బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలోని కస్తూరిబా స్కూలు డ్రైనేజీ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయి. ఓపెన్ డ్రైనేజీని వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు గురువారం డ్రైనేజీ నిర్మాణ పనులను అడ్డుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుచ్చయ్యపేట వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి సంఘటనా స్థలానికి వెళ్లి కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రెండు వైపులు డ్రైనేజీ నిర్మించి కస్తూరిబా హాస్టల్ నీరును రెండువైపులా వెళ్లేటట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ కాలువలపై ఎక్కడ పలకల అవసరమైతే అక్కడ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీంతో వివాదం సద్దుమణిగింది. డ్రైనేజ్ నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవో లావరాజు, కస్తూరిబా ప్రత్యేక అధికారి అన్నపూర్ణ దేవి, కాంట్రాక్టర్ సత్యనారాయణ, వార్డ్ మెంబర్ వెలుగులు అయ్యన్నదొర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

డ్రైనేజీ నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

సామాజిక మరుగుదొడ్లు లేక అవస్థలు

మున్సిపాలిటీ ఏర్పడి 12 ఏళ్లయినా ఏర్పాటు చేయని వైనం

ఇండోర్ స్టేడియం వద్ద సామాజిక వరుగుదొడ్లు

ప్రజాశక్తి - యలమంచిలి : జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు సాధించడానికి కృషి చేస్తున్నట్లు మున్సిపాలిటీ అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాటలు వల్లె వేస్తున్నారు తప్ప ఆచరణ సాధ్యమైన కార్యాచరణ చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలో సామాజిక మరుగుదొడ్లకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత దాదాపు శూన్యంగానే చెప్పాలి. మున్సిపాలిటీ శివారు గ్రామాల్లో బహిరంగ మల విసర్జనను అరికట్టామని కాగితాల్లో లెక్కలైతే కనిపిస్తున్నాయి గాని, ఇప్పటికీ రామారాయుడుపాలెం, సోమలింగపాలెం, కట్టుపాలెం, మంత్రిపాలెం, తురంగలపాలెం, జంపపాలెం మొదలైన ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన జరుగుతూనే ఉంది.

యలమంచిలి మున్సిపాలిటీ ఏర్పడే (2011 డిసెంబరు) నాటికి సుమారు పట్టణ జనాభా 50వేలుగా అంచనా వేశారు. పట్టణ జనాభా దాహార్తి తీర్చడంతో పాటు చెత్త, మరుగు నిర్వహణకు ప్రాధాన్యతనిచ్చి స్వచ్ఛ సర్వేక్షణ్ మంచి ర్యాంకు సాధించాలని భావించారు. కాని ఆ లక్ష్యం నెరవేరేలా చర్యలు తీసుకోవడంలో వైఫల్యం కనిపిస్తోంది. ముఖ్యంగా వ్యాపార, వాణిజ్య ప్రాంతాల్లో ప్రభుత్వ మరుగుదొడ్లే లేవు. పట్టణంలోని పాత జాతీయ రహదారి, బస్టాండ్, దిమిలిరోడ్డు, కూరగాయల మార్కెట్, చేపల బజార్, స్టేట్‌బ్యాంకు జంక్షన్ మొదలైన ప్రాంతాలు జనంతో నిత్యం రద్దీగా ఉంటాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కడా నామమాత్రంగానైనా మరుగుదొడ్లు లేవు. మగవారు సిగ్గుపెడ చెవిన పెట్టి రోడ్డు పక్కన మూత్ర విసర్జనకు దిగుతారు. మగువల పరిస్థితి అయితే దయనీయం. షుగర్ వ్యాధిగ్రస్తుల పరిస్థితి మరీ ఇబ్బందికరం. యలమంచిలి మున్సిపాలిటీ సామాజిక మరుగుదొడ్లను ధర్మవరం ఇండోర్‌స్టేడియం దగ్గర ఒకటి, బాప్టిస్ట్ చర్చి సమీపంలో మరొకటి నిర్వహిస్తుంది. ఇవి కాక బస్టాండ్‌లో ఆర్టీసీ సులాభ్ కాంప్లెక్స్ పేరిట రూ.5 లక్షల ఖర్చుతో మరుగుదొడ్లు నిర్మించినప్పటికీ నిర్వహణ లేక మూతపడింది. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న మరుగుదొడ్లు ఆక్షన్ దారు రూ.5 వసూలు చేయాల్సి ఉండగా రూ.10 వసూలు చేస్తున్నాడు. ఇక రైల్వే స్టేషన్‌లో పే అండ్ యూజ్ పేరిట నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణ లేక కంపు కొడుతున్నాయి. యలమంచిలిలో మరుగు దొడ్లు నిర్మాణం, నిర్వహణ ఆవశ్యకత ఎంతైనా ఉందని సీనియర్ సిటిజన్స్ చెబుతున్నారు. రానున్న కాలంలో అవసరమైన నిధులు సమకూర్చి మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని పలువురు పేర్కొంటున్నారు.

తులసీరావు జ్ఞాపకార్థం ఆసుపత్రికి పరికరాలు అందిస్తాం

ఆయన కుమార్తె, కుమారుడు రమాకుమారి, ఆనంద్‌కుమార్

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్

మున్సిపాలిటీ పరిధిలో తులసీనగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూ.3 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి కావాల్సిన కొన్ని పరికరాలను తమ తండ్రి ఆడారి తులసీరావు జ్ఞాపకార్థం అందిస్తామని తులసీరావు కుమార్తె, యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, కుమారుడు, ఎపిఎంఎస్ఎంఇ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. యలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజుతో కలిసి రమాకుమారి, ఆనంద్‌కుమార్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్మాణ పనులలో ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నీడనిచ్చే చెట్లను నాటాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, డిసిసిబి మాజీ ఛైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోద్దేపు గోవింద్, వైసిపి సీనియర్ నాయకుడు బోద్ధపు ఎర్రయ్యదొర, డాక్టర్ నిహారిక, ప్రభుత్వ వైద్యాధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-యలమంచిలి రూరల్ : పార్టీలతో సంబంధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు తెలిపారు. ఎలమంచిలి మున్సిపాలిటీ ఎర్రవరం సచివాలయ పరిధి 11, 19 వార్డులలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పరిపాలన ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే తన సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగులను వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ బోద్దేపు గోవింద్, వైసిపి సీనియర్ నాయకులు బోద్ధపు ఎర్రయ్య దొర, ఆరేపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, దూళి నరసింహమూర్తి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం : ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మించింది లేదని ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలో అన్నవరం సచివాలయం-5 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటరావు, వెంకటేష్, పందిరి శ్రీను, స్థానిక సర్పంచ్ బి శ్రీను, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, నెహ్రూ, ఛైర్మన్ సత్య రావు పాల్గొన్నారు.

ములగాడ : ప్రజా సమస్యలు ఏవైనా వాటి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని వెంటనే పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, విశాఖ డెయిరీ ఛైర్మన ఆడారి ఆనందకుమార్ అన్నారు. శుక్రవారం 40వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వార్డుకార్పొరేటర్ గుండపునాగేశ్వరరావు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైసిపి నేతలతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు. కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి-అచ్యుతాపురం : విజయ వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెదపాడు ఖాజీపాలెం గ్రామాలలో పోషకాహారంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు యూనివర్సిటీ విద్యార్థులు విచ్చేశారు. పోషక విలువలు కోల్పోకుండా వంటలు తయారు చేయడం చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ లలిత కుమారి, కాజీ పాలెం గ్రామ సర్పంచ్ పేలా నరసింహారావు, ఎంపీటీసీ సభ్యురాలు పిలా ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటిని తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

బోయిల కింతాడలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో వైసిపి మండల అధ్యక్షులు, పంచాయతీ సర్పంచ్ బూరె బాబురావు, పంచాయతీ కార్యదర్శి జామి అప్పారావు ఆధ్వర్యాన అన్ని వీధుల్లో ప్రత్యేక ప్రణాళికతో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అనారోగ్యం, అంటువ్యాధులకు గురికాకుండా మంచి ఆరోగ్యంతో ఉండాలని, మంచి ఉన్నతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని ఈ పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు.

నృత్య ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

సెయింట్ జాన్స్‌లో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ పాఠశాలలో రంజాన్ వేడుకలు శుక్రవారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబొల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మతసామరస్యంతో కలిసి ఉండాలని సూచించారు. ముందుగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బత్తుల అనురాధ, ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు

చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని హరిపురం, వెంకటాపురం గ్రామాల ప్రధాన జంక్షన్లలో ఆయా పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. హరిపురం పంచాయతీ ప్రధాన జంక్షన్లో ఆంజనేయస్వామివారి ఆలయం వద్ద పంచాయితీ సర్పంచ్ దంపతులు ధూళి దేముడమ్మ, అప్పారావుల ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని జెడ్పీటీసీ సభ్యులు ధూళి నాగరాజు, ఎంపీడీవో కొండలరావు ప్రారంభించారు. వెంకటాపురం రామాలయం వద్ద ఆయా పంచాయతీ సర్పంచ్ కిల్లాడ తాతబ్బాయి గ్రామ పెద్దలతో కలిసి ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎంపీడీవో కొండలరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్డీ రాజు, పలువురు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.



హరిపురంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచిత బియ్యం పంపిణీ చేయాలని

గిరిజనుల వినూత్న నిరసన

నిరసన చేపడుతున్న సిపిఎం నేతలు, గిరిజనులు

ప్రజాశక్తి-కొత్తకోట:తక్షణమే నాలుగు నెలల ఉచిత బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నోట్లో ఆకులు, చేతులలో కంచాలు పట్టుకొని ఆదివాసీ గిరిజన లబ్ధిదారులు శుక్రవారం కడ గెడ్డ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన చేపట్టారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ పరిధిలో జిసిసి రేషన్ డిపో నెం 24 పరిధిలో కడగడ్డ, నేరేడుబంద, జెడ్. జోగంపేట, రొచ్చిపనుకు, తాటిపర్తి గ్రామాల్లో 300 రేషన్ కార్డులకు గత మూడు నెలల నుండి, గత సంవత్సరం నవంబర్, డిసెంబర్‌కు ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం ద్వారా అందించే బియ్యం కూడా అందలేదని మూడు రోజుల కిందట ఆందోళన చేయడంతో రావికమతం తహసీల్దార్ మహేశ్వరరావు, అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో అధికారులు డీలర్ పై 6 ఏ కేసులు నమోదు చేసి కేసును తప్పు తోవను పట్టిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు విమర్శించారు. కేవలం మూడు టన్నులు బియ్యం మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేయలేదని నివేదిక ఇవ్వడం వెనుక రాజకీయ ఒత్తిడులు ఉన్నాయన్నారు. కేసులతో గిరిజన లబ్ధిదారులకు ఒరిగేది ఏమి లేదన్నారు. తక్షణమే నాలుగు నెలల బియ్యం పంపిణీ చేయాలనీ గోవిందరావు డిమాండ్ చేశారు. బియ్యం పంపిణీ చేయక పోవడంతో ప్రైవేటు వ్యాపారస్తుల నుండి కేజీ రూ.20ల చొప్పున కొనుగోలు చేస్తున్నారన్నారు. గొర్రెలు, మేకలు అమ్ముకొని, వీరంతా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ ఇస్తామని చెబుతుందని కానీ రేషన్ డీలర్, రేషన్ పంపిణీ వాహనం యజమాని కుమ్మక్కై గిరిజన నోట్లో మట్టి కొడుతున్నారని ఆరోపించారు. తక్షణమే రేషన్ పంపిణీ చేయకుంటే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఉల్లి రాజబాబు, ఉల్లి సోమరాజు, టేకు రవి, ఉల్లి రాజులమ్మ, మహిళలు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్లో నర్సీపట్నం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు లెవెల్ - 1లో అర్హత సాధించిన 306 మంది విద్యార్థులలో 249 మంది లెవెల్-2లో అర్హత సాధించి ప్రతిభ చాటారు. 30మంది కన్సలేషన్ ప్రైజ్, 89 మంది గోల్డ్ మెడల్స్, 160 మంది మెరిట్ సర్టిఫికెట్స్ పొందారని పాఠశాల ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ, పోటీ పరీక్షలకు మంచి పునాది వంటిదని తెలిపారు.ఉత్తరాంధ్ర శ్రీచైతన్య పాఠశాలల ఏజిఎం ఎంవి. సురేష్ విద్యార్థులను అభినందించారు. గాజువాక రీజనల్ ఇంచార్జ్ మాకిరెడ్డి రమణ, కోఆర్డినేటర్ లెంక రాజేష్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎ.వి.రమణ, డీన్ వానపల్లి నాగేశ్వరరావు, ప్రైమరీ ఇన్చార్జ్ నాగ మైథిలి, సత్యప్రభ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పాయకరావుపేట:స్థానిక శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏజీఎం సురేష్, ఆర్ఐ గోపీనాథ్ ప్రారంభించారు. యూకేజీ పిల్లలకు సర్టిఫికెట్, మెడల్ ప్రదానం చేశారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గౌరీ, ప్రీ ప్రైమరీ టీచర్స్ పాల్గొన్నారు.

చిన్నారులతో ఉపాధ్యాయులు

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల:ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు వెంకటాపురం పి.హెచ్.సి వైద్యులు సుదీప్ తెలిపారు. శుక్రవారం కైలాసపట్నంలో సుమారు 95మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా బిపి, షుగర్ పేషెంట్లు అధికంగా వచ్చారని, ఫీవర్ కేసు నమోదు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు పాల్గొన్నారు.

23న కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:పాత కేడీపేట రామాలయం వద్ద ఈ నెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని సర్పంచ్ పందిరి సత్యనారాయణ తెలిపారు. కాకినాడ, ధర్మవరం, మామిడి కుదురు అంజు కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు ఒరిజినల్స్ తీసుకురావాలని, పాత రిపోర్టులు, ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఆపరేషన్‌కి వచ్చే రోగికి మాత్రమే రవాణా, భోజన, వసతి సదుపాయం ఉంటుందన్నారు. కంటి వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ల్యాబ్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్ :స్థానిక. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న జయప్రద మార్టిన్ రిటైర్డ్ కావడంతో అధ్యాపక సిబ్బంది ఘన సన్మానం చేశారు. శుక్రవారం కాలేజీలో ప్రిన్సిపాల్ జి.చిన్నారావు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చిన్నారావు, అధ్యాపకులు శర్మ మాట్లాడుతూ, అంకితభావంతోనూ కాలేజీలో పనిచేసి అధికారులతోనూ, విద్యార్థిని విద్యార్థులతోనూ కలుపుగోరుగా పని చేశారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ శోభ, శర్మ, చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

జయప్రద దంపతులను సన్మానిస్తున్న అధ్యాపకులు

శ్మశాన భూమి ఆక్రమణపై విచారణ

సర్వే చేపడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని లింగంపేట పంచాయతీలో శివారు గ్రామమైన గవిరంపేట గ్రామానికి చెందిన 24 సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ చెరువు భూమికి ఆనుకుని ఉన్న శ్మశానవాటికలో భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్థులు గత నెల అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిమిత్తం శుక్రవారం గొలుగొండ ఆర్ఐ నాగేశ్వరరావు, లింగంపేట వీఆర్వో, సర్వేయర్లతో కలిసి స్థలాన్ని సందర్శించి సర్వే నిర్వహించారు. శ్మశానం ఉన్న స్థలం సర్వే నంబర్ 49లో గల జిరాయతీ పరిధిలోకి వస్తుంది. ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టిలో పెట్టిన తర్వాత తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపి శ్మశాన సరిహద్దులు గుర్తించకుండానే సిబ్బంది వెనుతిరిగారు. ఇదిలా ఉండగా ఈ శ్మశాన భూమిని గవిరంపేట గ్రామానికి చెందిన శ్రీరంరెడ్డి నాయనప్ప(లేటు) సుమారు 80 సంవత్సరాల క్రితం శ్మశాన అవసరం నిమిత్తం దానంగా ఇచ్చారని, తన భర్త మాట ప్రకారం శ్మశాన భూమిలో ఉన్న ఆక్రమణలు తొలగించి గ్రామస్థులకు అప్పగించాలని స్వయాన భూయాజమాని భార్య ఉగ్రయ్యమ్మ చెప్పినప్పటికీ తాము కేవలం సర్వే నంబర్ గుర్తించడానికే వచ్చామని చెబుతూ రెవెన్యూ అధికారులు వెనుతిరుగారు. దీనిపై మండల సర్వేయర్ చినబాబుని గ్రామస్థులు వివరణ కోరగా బుధవారం తానే స్వయంగా వచ్చి పూర్తి స్థాయిలో విచారణ జరిపి సరే చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సర్వే పూర్తి చేయండి

ప్రజాశక్తి- నక్కపల్లి:ఎన్టిజి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో సీతారామరాజు సూచించారు. మండలంలోని ఉద్దండపురం సచివాలయాన్ని శుక్రవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించి వాడుకలోకి తీసుకు రావాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. చెరువును పరిశీలించి సుందరీకరణ పై చర్చించారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో

గుమ్మాలపాడులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని గుమ్మాలపాడు గ్రామంలో సర్పంచ్ బంటు సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామం లో గత నాలుగైదు సంవత్సరాల నుంచి కాలువలలో పూడిక పోయిన చెత్తాచెదారాన్ని జెసిబి సహాయంతో తొలగించారు. గ్రామంలో పెద్ద కాలువ, డ్రైన్లలో చెత్తాచెదారాన్ని తొలగించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో దోమల నివారణకు మందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. సొంత డబ్బులతో ఈ పనులను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పనులు చేయిస్తున్న సర్పంచ్

ఏర్పాటు చేసిన ఘటాలు

ఉపమాకలో ఘటాభిషేకం

ప్రజాశక్తి -నక్కపల్లి: ఉపమాక వెంకన్న గరుడాద్రి పర్వతంపై శుక్రవారం ఉదయం స్వామివారి ఆలయం వద్ద అష్టోత్తర ఘటాభిషేకం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ముందుగా కొండపై వున్న కల్కి అవతార వేంకటేశ్వరస్వామి నిజరూపానికి విశేష పుష్పాలంకరణ చేశారు. 108 కలశలతో అష్టోత్తర ఘటాభిషేకం, విశేష సుగంధ పరిమళ ద్రవ్యాలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు .

వేగంగా గృహ నిర్మాణాలు

గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-నక్కపల్లి:వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని తహసీల్దార్ నీరజ, ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్డి వెంకటనారాయణ అన్నారు. మండలంలోని ఉద్దండపురం గ్రామంలో శుక్రవారం జగనన్న లే అవుట్‌ను హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. పేమెంట్లు మంజూరు విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జగనన్న కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

కోటవురట్ల :గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి అరుణ శ్రీ, జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి సూచించారు. శుక్రవారం కైలాసపట్నంలో నిర్మిస్తున్న హౌసింగ్ కాలనీ నిర్మాణాలను మండల స్థాయి అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు సిబ్బంది లబ్ధిదారులకు సహకరించాలని సకాలంలో వారికి బిల్లులు నిర్మాణ సామాగ్రి అందజేయాలని సిబ్బందికి సూచించారు. మండల స్థాయి అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, పిఆర్‌జెఈ వర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కరుణ, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

భక్తులపై తేనెటీగల దాడి

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని ఉపమాక వెంకన్న కొండపై శుక్రవారం ఉదయం భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో 10 మంది భక్తులు గాయపడ్డారు. కొండపై వున్న ఆలయ ప్రాంగణంలో అర్చకులు హెూమం చేస్తుండగా, హెూమం పొగకు సమీపంలో వున్న తేనెటీగలు చెదిరి స్వైరవిహారం చేసి అక్కడున్న భక్తులపై దాడి చేశాయి. నక్కపల్లికి చెందిన రేజేటి సింగరాచార్యులు, ఎలమంచిలికి చెందిన శ్రీరంగం శ్రీనివాస్, ఉపమాకకు చెందిన గొట్టుముక్కల భరద్వాజ్ తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కె.మంగామణి, శాయమ్మ, బాలసుబ్రహ్మణ్యం, శ్రీవత్స సహా మరో నలుగురి భక్తులపై తేనెటీగలు దాడి చేయడంతో వీరు కూడా స్వల్పంగా గాయ పడ్డారు. గుంపులు, గుంపులుగా తేనెటీగలు వెంబడించడంతో కొండపై వున్న భక్తులు ప్రాణ భయంతో కిందకు పరుగులు తీశారు. బాధిత కుటుంబ సభ్యులు తేనెటీగల దాడిలో గాయపడ్డ వారిని నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి తరలించగా వైద్యాధికారులు చికిత్స అందించారు. వీరి పరిస్థితి నిలకడగానే వుందని, ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యులు తెలిపారు.

గాయపడ్డ భక్తుడు

ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

ప్రజాశక్తి-గొలుగొండ: పాతకృష్ణదేవిపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోటవురట్ల: మండలంలో బోడపాలెం మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ అప్పారావు, స్థానిక సర్పంచ్ ఎరుకు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. అనంతరం ఎంఈఓ అప్పారావును సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో చిన్నారులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఇఒను సన్మానిస్తున్న టీచర్స్

భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ఆర్‌డిఒ పర్యటన

ప్రజాశక్తి-రోలుగుంట: మండలంలోని కొవ్వూరు గ్రామ పంచాయతీ పరిధిలో వెదుళ్లవలస రెవెన్యూ గ్రామంలో రీ సర్వేలో వాస్తవంగా వారసులు, ప్రభుత్వ భూములను గుర్తించ లేదని గ్రామానికి చెందిన బంటు రాజు కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆర్డీఓ జయరాం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బడా పెట్టుబడిదారులకు బిజెపి ఊడిగం

- ప్రచార భేరిలో సిపిఎం, సిపిఐ నాయకులు

ఆరిలోవలో ప్రచారం చేపడుతున్న నాయకులు

బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార భేరి మండుటెండలో సాగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ నగర్, సుందరయ్యనగర్, టిబిసి పాయింట్ ప్రాంతాల్లో ప్రచార భేరీ పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎస్‌కె.రెహ్మాన్ మాట్లాడుతూ కేంద్రంలో ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు, వంద రోజుల్లో నిత్యావసర సరుకుల ధరలు తగ్గింపు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు వి.నరేంద్రకుమార్, ఎస్.రంగమ్మ, అప్పారావు, పి.శ్రీనివాసరావు, దేవుడమ్మ పాల్గొన్నారు.

మధురవాడ : ఈ నెల 26న సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగసభను జయప్రదం చేయాలని ఆయా పార్టీల నేతలు కోరారు. జివిఎంసి ఐదోవార్డు పరదేశీపాలెంలో ప్రచారభేరి బహిరంగసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు నాయకులు డి అప్పలరాజు, వి సత్యనారాయణ, దుంప అప్పలరెడ్డి, బి.భారతి, వి.సన్నిపాత్రుడు,డి కొండమ్మ పాల్గొన్నారు.

తగరపువలస : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించాలని కోరుతూ 26న కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక జంక్షన్‌లో వాల్ పోస్టర్‌ను విడుదల చేసారు ఆయా పార్టీల నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, సిపిఐ నాయకులు అల్లు బాబూరావు, కానూరి రాంబాబు, ఎం అప్పలరాజు, ఎస్ ఆదినారాయణ, వై అప్పలనరసయ్య పాల్గొన్నారు.

గాజువాక: ఉక్కు పరిరక్షణకు ప్రజా భాగస్వామ్యం అవసరమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెఎం. శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. పెదగంట్యాడ కూడలిలో ప్రచారభేరిని ప్రారంభించారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలంతా ముక్తకంఠంతో నిరసించాలని పిలుపునిచ్చారు. వామపక్ష నేతలు కశిరెడ్డి సత్యనారాయణ, యేలేటి శ్రీనివాస్, జి.ఆనంద్, కోవిరి అప్పలరాజు , అప్పారి విష్ణుమూర్తి, కణితి అప్పలరాజు, పల్లేటి పోలయ్య, పాల వెంకయ్య, వై.నందన్న , అప్పలరెడ్డి, డి.వెంకటరావు పాల్గొన్నారు.

భీమునిపట్నం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలిలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. అప్పికొండ వీధి, గాడువీధి, గొల్ల వీధి, నెహ్రూ వీధి తదితర ప్రాంతాల్లో పాద యాత్ర నిర్వహించి కరపత్రాలను పంచారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ముఠా కార్మికులు పాల్గొన్నారు

పరవాడ : ఈ నెల 26న కూర్మన్నపాలెంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు వి.వి.రమణ పిలుపునిచ్చారు. ప్రచార భేరి కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో ఉక్కునగరంలో జరిగింది. రమణ మాట్లాడుతూ దేశ సంపదను అదాని, అంబానీకి మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు. బి.శ్రీనివాస్, డి.లక్ష్మి, జి.రాము నాయుడు, జె మణి, రాము, అప్పారావు పాల్గొన్నారు.

సబ్బవరం: బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి కోరారు. మండలంలోని వంగలిలో ప్రచారం చేశారు.డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు జి.కోటేశ్వరరావు, గండి నాయన బాబు, ఉప్పాడ సత్యవతి, యర్రా సోంబాబు, చిన్నికృష్ణ, కంద అప్పారావు, రామునాయుడు, సోము నాయుడు పాల్గొన్నారు.

కె.కోటపాడు : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని సిపిఎం మండల నాయకులు ఎర్ర దేవుడు విమర్శించారు. మండలంలోని కింతాడ శివారు బర్తివానిపాలెం గ్రామంలో ప్రచార భేరి నిర్వహించారు. ఆ గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన

అచ్యుతాపురంలో...

గొలుగొండలో...

సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వనము సూర్యనారాయణ. ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని మోసయ్యపేట గ్రామాల్లో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు కరి అప్పారావు, అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మోడీ అవలంబిస్తున్న నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి దేవుడు నాయుడు, ఎస్ బ్రహ్మాజీ, వివి శ్రీనివాసరావు, కె సోమనాయుడు, ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను ప్రతి ఒక్కరు నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని సిపిఎం, సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. ప్రచారభేరిలో భాగంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ నాయకులు మాట్లాడుతూ, ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను, ఓడరేవులను బిజెపి కార్పొరేట్లకు అక్రమంగా కట్టబెడుతుందని విమర్శించారు.

గొలుగొండ: సిపిఎం, సిపిఐల ప్రచార భేరి నియోజకవర్గం సభ ఈ నెల 28న సాయంత్రం 4గంటలకు నర్సీపట్నంలో జరుగుతుందని ఈ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు కోరారు. ఈ సభకు సిపిఐ, సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. గొలుగొండ, పాతమల్లంపేట, ఎన్.గదబపాలెంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా అడిగర్ల రాజు మాట్లాడుతూ, సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్.ఒ.ఎఫ్ఆర్ పట్టాలు, రైతు బరోసా అందడం లేదన్నారు. జీడిమామిడి పంటకు మార్కెట్‌లో ధర ఉన్నప్పటికీ రైతులకు ఆ ధరను ఇవ్వడం లేదన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడుతూ, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు, జి.శివ, సత్తిబాబు, రామకృష్ణ, తలుపులు, రాము పాల్గొన్నారు.

పాండురంగ స్వామి ఆలయ ఆదాయానికి గండి

- శిథిలావస్థలో షాపింగ్ కాంప్లెక్స్ - మరమ్మతుకు నోచని వైనం

శిథిలావస్థలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్


ఆలయం

ప్రజాశక్తి-పాయకరావుపేట: పాయకరావుపేట పట్టణంలోని స్థానిక పాండురంగ స్వామి ఆలయానికి వచ్చే ఆదాయం గండి పడుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేవస్థానానికి పాలకవర్గం లేక పోవడంతో అధికారులు చెప్పిందే శాసనంగా మారింది.తునిలో ఉన్న పాండురంగ స్వామి షాపింగ్ కాంప్లెక్స్‌లో నెలకు 5 లక్షల రావాల్సిన ఆదాయం వేల రూపాయలకే పరిమితమైంది. ఈ శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్ స్థలంలో షాపులు పూర్తిగా కూల్చి వేసి నూతనంగా 30 షాపులు నిర్మించాలని పది సంవత్సరాలు కిందటే ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దేవస్థానం అధికారులు శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న వ్యాపారులతో కుమ్మక్కవడంతో ఆ నూతన షాపింగ్ కాంప్లెక్స్ ప్రతిపాదన అలాగే మిగిలి పోయింది.

పాయకరావుపేట నడిబొడ్డున తాండవ బ్రిడ్జిను ఆనుకుని పురాతన కాలం నుంచి పాండురంగ స్వామి దేవస్థానం ఉంది. ఈ ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఆలయానికి ఈవో, అటెండర్, అర్చకులు, స్వీపర్, ఇతర ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.

అప్పట్లో ట్రస్ట్ బోర్డు చైర్మన్‌ల పుణ్యమా అని శిథిలావస్థలో ఉన్న ఆలయ అభివృద్ధి చెందింది. సుమారు 40 లక్షలు పట్నంలో ఉన్న ప్రజల ద్వారా, ఆర్థిక వనరుల ద్వారా సమకూర్చి అప్పటి చైర్మన్ యాళ్ళ వరహాల బాబు ఆలయం నిర్మించారు. ధనిశెట్టి బాబూరావు, దగ్గుపల్లి సాయి బాబా తదితరులు చైర్మన్ లుగా ఉన్నప్పుడు కూడా ఈ ఆలయంను అనుకుని ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ కళ్యాణ మండపం నిర్మించారు. దీంతో ఆదాయం కూడా లక్షల్లో పెరిగింది. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వచ్చిన ప్రతిసారి ఏదో ఒక అభివృద్ధి చేపట్టేవారు. కాగా తుని పట్టణ నడిబొడ్డున సుమారు 450 గజాలకు పైగా దేవస్థానం స్థలంలో పది షాపులతో షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. ఈ షాపింగ్ కాంప్లెక్స్ శిథిలమై పోవడంతో అప్పటి చైర్మన్ దగ్గుపల్లి సాయిబాబా మూడు ఫ్లోర్లతో 30 షాపులు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్దం చేశారు. శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉంటున్న వారు అద్దె చెల్లించే విషయంలో వాగ్వాదం జరిగి దేవస్థానం అధికారులు కోర్టును ఆశ్రయించడంతో ఆ ప్రతిపాదన అలాగే మిగిలి పోయింది. తర్వాత కోర్టు వివాదం మూడేళ్ల క్రితమే పూర్తయింది. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించే పనిలో అధికారులు ముందుకు వెళ్లలేదు. శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్ కడితే అద్దె పెరిగే ఆ భారం తమపై పడుతుందన్న ఉద్దేశంతో అదే శిథిలమైన షాపుల్లో ఉంటూ అధికారులకు లంచాలు ఎరచూపి షాపుల్లో ఉన్న స్థలంలో స్లాబ్ సైతం వేసుకుని షాపులను పలువురు నిర్మించుకుంటున్నారు. ఇటీవల మెయిన్ రోడ్డును ఆనుకుని ఒక షాపును 15 రోజులు పైగా స్లాబ్‌లు వేసుకుని మరమ్మత్తులు చేస్తున్నారు.ఆ హక్కు షాపుల్లో ఉంటున్న వారికి లేదు. ఈ శిథిలమైన షాపింగ్ కాంప్లెక్స్ పునర్నిర్మాణం జరిగితే సుమారు 30 షాపులకు గాను ఒక్క షాపుకి 25 వేల నుండి 40 వేల సగటు నెలకి అద్దె వస్తుంది. దీంతో దేవస్థానానికి నెలకి 6 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది.